

### శ్రీశైలం దుర్ఘటనపై ఎంపీ నామ

# తీవ్ర దిగ్భ్రాంతి

- క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలపై ఫోన్‌లో మాట్లాడిన నామ నాగేశ్వరరావు
- ఘటనపై పూర్తి స్థాయిలో నామ ఆరా
- మెరుగైన వైద్యం అందించాలని అధికారులను కోరిన నామ
- క్షతగాత్రులతో మాట్లాడి, ఓదార్చిన నామ నాగేశ్వరరావు

5వ పేజీలో..

కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
ఆదివారం 07, మే 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## అమ్మకు అన్నం పెట్టనోడు...

# పిన్నమ్మకు గాజులు చేయిస్తాడా?

- మోడల్ రైతులంటూ పక్క రాష్ట్రాల్లో చూపించి మోసం చేస్తున్నారు
- ఎంఎస్‌పీ ధరతో కొనుగోలు చేస్తే ఏ 'బంధు' అవసరం లేదు
- మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- ఖమ్మంలో భారీగా రైతు భరోసా యాత్ర
- కలెక్టరేట్ ఎదుట పొంగులేటి అనుచరులకు, పోలీసుల మధ్య తోపులాట, వాగ్వాదం..





ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రైతులను మోడల్ రైతులు అంటూ, బీఆర్ ఎస్ పార్టీ పెట్టి పక్క రాష్ట్ర మైన మహారాష్ట్రలో కేసీఆ ర్ చూపిస్తున్నారని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివా సరెడ్డి ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై శనివారం ఖమ్మంలో శ్రీనన్న రైతు భరోసా యాత్రను శ్రీకారం చుట్టారు. తొలుత పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన నివాసం నుంచి భారీగా ర్యాలీలో గోపాల పురంలో ఉన్న కలెక్టరేట్ సమీకృత కార్యాలయం వరకు ట్రాక్టర్, ఎడ్ల బండితో వెళ్లారు. అక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల మిగతా 2లో..



### టీఎన్‌జీఓ రాష్ట్ర నూతన కార్యవర్గానికి జిల్లా యూనియన్

# ఘన సన్మానం..

- నూతన కార్యవర్గంలోకి జిల్లాకు రెండు కీలక పదవులు
- హర్షం వ్యక్తం చేసిన జిల్లా టీఎన్జీవో శాఖ ఉద్యోగులు

2వ పేజీలో..

### వద్దిరాజు నారాయణ, వెంకటనర్సమ్మ పుణ్య దంపతులకు

# ఘన నివాళులు



ఇనగుర్తి, కెరటం న్యూస్

తమ తల్లి వెంకటనర్సమ్మ 9వ వర్ధంతి సందర్భంగా స్వగ్రామం ఇనుగుర్తిలో ప్రత్యేక పూజలు చేసిన కుమారులు, కుటుంబ సభ్యులు తమ తల్లిదండ్రులను గుర్తుచేసుకు న్నారు. తల్లిదండ్రులు వెంకట నర్సమ్మ, నారాయణ స్మృతి వనంలో వారి విగ్రహాలకు పూలు జల్లి శ్రద్ధాంజలి ఘటించిన వద్దిరాజు వంశస్తులు, బంధుమిత్రులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా బ్రహ్మణులకు స్వయంపాకం, దక్షిణ అందజేసిన వద్దిరాజు సోదరులు ఘనంగా సత్కరించారు.

**వెంకటనర్సమ్మ జ్ఞాపకార్థం గ్రామస్తులకు అన్నదానం చేసిన వద్దిరాజు సోదరులు**

స్వర్గీయ వద్దిరాజు నారాయణ, వెంకటనర్సమ్మ పుణ్య దంపతులకు వారి వంశస్తులు, బంధుమిత్రులు మిగతా 2లో..



# అమ్మకు అన్నం పెట్టనోడు... పిన్నమ్మకు గాజులు చేయిస్తాడా?



(మొదటిపేజీ తరువాయి..)

సమావేశంలో మాట్లాడారు.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అకాల వర్షాలతో మొక్కజొన్న, వరి పంట నష్టపోతే ఇప్పటి వరకు ప్రభుత్వం రైతులకు ఎలాంటి తక్షణం సహాయం అందించలేదన్నారు. అమ్మకు అన్నం పెట్టనోడు... పిన్నమ్మకు గాజులు చేస్తాడా అంటూ.. ఎద్దేవా చేశారు. ఖమ్మం జిల్లాకు ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటన చేసి ఎన్ని రోజులైంది..? తక్షణమే అంటే.. ఎన్ని రోజులు అంటూ..? కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నష్టపోయిన రైతులకు రూ.10 వేలు ఇస్తామని ఎన్ని రోజులు అయిందో ప్రభుత్వమే చెప్పాలన్నారు. రైతుల పంటను ఎంఎస్ పీ ధరకు కొనుగోలు చేసే, ఏ బంధు అవసరం లేదన్నారు. అకాల వర్షాలకు పంట పొలాల్లో తడిసిన ధాన్యాన్ని రాజకీయ వివక్ష లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను ఎకరాకు రూ. 30 వేల రూపాయలు నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యమంత్రి హామీ రుణ మాఫీ వెంటనే అందించి రైతులను ఆదుకోవాలన్నారు.

అనంతం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్లకు అందజేశారు.

**అధిక సంఖ్యలో పాల్గొన్న రైతులు..:** మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉదయం 11.00 తన నివాసం నుంచి పెద్ద ఎత్తున జన సమూహంతో కలిసి యాత్ర ప్రారంభించారు. కాలినడక ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అకాల వర్షాలతో దెబ్బతిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ముందుకు సాగారు. శ్రీ శ్రీ విగ్రహం నుంచి కాలినడక ద్వారా నూతన కలెక్టరేట్స్ వరకు యాత్ర కొనసాగించారు. యాత్ర మధ్యలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఖమ్మం జిల్లాలో సీఎం కేసీఆర్ పర్యటించి ఎన్ని రోజులు గడుస్తున్నాయి..? తక్షణమే అంటే ఎన్ని నెలల..? అంటూ ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. ఈ రైతు భరోసా యాత్రకు వివిధ మండలాల నుంచి భారీగా రైతులు తరలివచ్చారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి ట్రాక్టర్, ఎడ్ల బండి నడుపుతూ కూడా తన నిరసన వ్యక్తం చేశారు.



**రైతు భరోసా యాత్రలో ఉద్రిక్తత..:** మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి రైతు భరోసా యాత్రలో జిల్లా కలెక్టరేట్ ఎదుట ఉద్రిక్తత ఏర్పడింది. పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరులు, పోలీసుల మధ్య తోపులాట, వాగ్వాదం చోటుచేసుకుంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతూ కలెక్టరేట్ లోపల వెళుతున్న నేపథ్యంలో పోలీసులు అడ్డుకున్నారు. లోపలికి వెళ్లేందుకు అనుమతి లేదని పోలీసులు వారిని అడ్డుకునే ప్రయత్నం చేయటంతో ఒక్కసారిగా పొంగులేటి అనుచరులు లోపలకు వెళ్లేందుకు ప్రయత్నించారు.



కొంతమందినే లోపలకు అనుమతించారంటూ రైతులు నిరసన వ్యక్తం చేశారు. కలెక్టరేట్ ఎదుట రైతులు చేతుల్లో మొక్కజొన్న వరి ధాన్యాలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ రైతు భరోసా యాత్రలో మాజీ ఎంపీ పొంగులేటి తో పాటు మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, మువ్వా విజయ బాబు, తుళ్ళూరి బ్రహ్మయ్య, బొర్రా రాజశేఖర్, విజయ భాయి ,కోటా రాంబాబు, పాయం వెంకటేశ్వర్లు, జారె ఆది నారాయణ, ఊకంటి గోపాలరావు తదితరులు ఉన్నారు.

---

### టీఎన్జీఓ రాష్ట్ర నూతన కార్యవర్గానికి జిల్లా యూనియన్

# ఘన సన్మానం..



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

టీఎన్జీవో కేంద్ర సంఘం నూతన రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గా ఎన్నికయిన మామిళ్ళ రాజేందర్ని, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన మారం జగదీష్ని అదేవిధంగా ఖమ్మం జిల్లా నుంచి టీఎన్జీవో రాష్ట్ర కార్యవర్గం లోకి నూతనంగా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన నందగిరి శ్రీను, కార్యదర్శిగా ఎన్నికయిన జి.ఎస్.ప్రసాద్ రావును ఖమ్మం జిల్లా టీఎన్జీవో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు షేక్.అఫ్జల్ హసన్, ఆర్.వి.ఎస్.సాగర్ల ఆధ్వర్యంలో తోటి ఉద్యోగులతో కలిసి శుక్రవారం హైద్రాబాద్ లోని టీఎన్జీవో భవన్ లో ఘనంగా సన్మానించారు. టీఎన్జీవో కేంద్ర సంఘం నూతన కార్యవర్గం లోకి ఖమ్మం జిల్లా కు రెండు కీలక పదవులు రావడం పట్ల జిల్లా టీఎన్జీవో శాఖ నుంచి ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర సంఘం లో ఉపాధ్యక్షులుగా నందగిరి శ్రీను,కార్యదర్శిగా జి.ఎస్.ప్రసాద్ రావు నియామకం అయ్యారు. శుక్రవారం హైదరాబాద్ లో కేంద్ర సంఘంకు ఎన్నికయిన నూతన కార్యవర్గం ను ఖమ్మం జిల్లా నుంచి టీఎన్జీవో అధ్యక్ష,కార్యదర్శులు షేక్.అఫ్జల్ హసన్,ఆర్.వి.ఎస్.సాగర్ లు యూనిట్ల,ఫోరమ్ల అధ్యక్ష,కార్యదర్శులు పెద్ద సంఖ్య లో టీఎన్జీవో భవన్కు తరలివెళ్లి అభి నందనలు తెలియజేశారు. జిల్లా మంత్రి వర్యులు పువ్వాడ అజయ్ కుమార్ ఆశీస్సులతో, టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మామిళ్ళ రాజేందర్, మారం జగదీష్ ల సహకారంతో జిల్లాకు సముచిత స్థానం కల్పిస్తూ రెండు కీలక పదవులు రావడం పట్ల ఖమ్మం జిల్లా టీఎన్జీవో పక్షాన జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హసన్, కార్యదర్శి ఆర్.వి.ఎస్. సాగర్ లు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా అఫ్జల్ హసన్ మాట్లాడుతూ రాష్ట్ర కార్యవర్గంలో జిల్లాకు కీలక పదవులు రావడంతో యూనియన్ లో మరింత బాధ్యత పెంచినట్లుగా భావిస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో ఉద్యోగుల సమస్యలపై పోరాడుతూ,సంఘానికి మంచి గుర్తింపు తీసుకువస్తామని అఫ్జల్ హసన్ అన్నారు. అలాగే జిల్లా నుంచి కేంద్ర సంఘంలోకి నూతనంగా ఎన్నికయిన ఇరువురు జిల్లాలోని ఉద్యోగుల సమస్యల పట్ల రాష్ట్ర నాయకత్వానికి ఎప్పటికప్పుడు అనుసంధానంగా ఉంటూ ఉద్యోగుల సమస్యల సాధన కొరకు కృషి చేయాలని కోరారు.

**టీఎన్జీఓ జిల్లా కార్యాలయానికి స్థలం కేటాయింపు..:** టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా కార్యాలయానికి స్థలం కేటాయించినందుకు జిల్లా మంత్రి వర్యులు శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ కి, జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ కి మరియు అడిషనల్ జాయింట్ కలెక్టర్ ఎన్.మధుసూధన్ కి టీఎన్జీవో శాఖ జిల్లా పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ సుంచు వీర నారాయణ, ఉపాధ్యక్షులు ఎండీ. మజీద్, తాడేపల్లి కిరణ్, టౌన్ అధ్యక్ష, కార్యదర్శులు నాగుల్ మీరా, కట్ట నవీన్, రురల్ యూనిట్ అధ్యక్షులు వెంకటరెడ్డి, సైదులు, వైరా యూనిట్ ప్రెసిడెంట్ ఎం.ఎన్.స్వప్న, సెక్రెటరీ రాజేష్, నేలకొండపల్లి ప్రెసిడెంట్ లవణ్, సెక్రెటరీ రవీందర్, కల్లూరు ప్రెసిడెంట్ ఎండీ. వజీరుద్దీన్, సెక్రెటరీ పి.సవర్జన్ పాల్, మహిళా విభాగం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శాబాసు జ్యోతి, ఈ .స్వప్న మరియు జిల్లా బాధ్యులు మల్లీశ్వరి, నగేష్,వై. శ్రీనివాసరావు, ఝాన్సీ, ఇమామ్, పురుషోత్తమరెడ్డి, యూసుఫ్, దేవేందర్, సైదులు, విజయకుమారి, సరోజినిదేవి, ఎ.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



---

### వద్దిరాజు నారాయణ, వెంకటనర్సమ్మ పుణ్య దంపతులకు

# ఘన నివాళులు

(మొదటిపేజీ తరువాయి..)



ఘన నివాళులర్పించారు.వద్దిరాజు వెంకట నర్సమ్మ 9వ వర్ధంతి సందర్భంగా వారి స్వగ్రా మం ఇనుగుర్తిలో కుమారులు, కోడళ్లు కిషన్–శశిరేఖ,దేవేందర్–ఇందిర, రవిచంద్ర–విజయలక్ష్మి, వెంకటేశ్వర్లు–ఉమా మహేశ్వరి, కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు.వేద పండితుల మంత్రోచ్చరణాల మధ్య ఆబ్ధికం పెట్టి, అటుతర్వాత పిండాలను కుమారులు గంగమ్మ తల్లికి సమర్పించారు. తమ వ్యవసాయ క్షేత్రంలో నెలకొల్పిన తల్లీ దండ్రుల చిత్రపటాల కు పూలు జల్లి,విగ్రహాల కు పూలమాలలు వేసి, కొబ్బరికాయలు కొట్టి శ్రద్ధాంజలి ఘటించారు. తమ కుటుంబం ఉన్నతికి వారు చేసిన కృషిని, త్యాగాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఆ తర్వాత వద్దిరాజు సోదరులు 65మంది బ్రహ్మణులకు స్వయం పాకంతో పాటు దక్షిణ అందించారు.తమ మాతృమూర్తి వెంకట నర్సమ్మ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ఇనుగుర్తి,ఆ పరిసర గ్రామాలకు చెందిన 2వేల మంది హాజరయ్యారు. ఈ సంద ర్భంగా ఎంపీ రవిచంద్రను పలువురు పంచా యతీ కార్యదర్శులు కలిసి తమ సర్వీసు క్రమ బద్ధీకరణ గురించి సహకరించాల్సిందిగా కోరగా, ఆయన సానుకూలంగా స్పందించారు. ప లువురు మహిళలు, పేదలు ఎంపీ వద్దిరాజుకు తమ కష్టాలు విన్నవించుకోగా, వారికి అక్కడి కక్కడే ఆర్థిక సాయ మందించారు.నారాయణ, వెంకటనర్సమ్మలకు వారి కూతురు, అల్లుడు శీలం లక్ష్మి–సత్యనారాయణ, కుమారులు వద్ది రాజు పెద వెంకటేశ్వర్లు–పద్మ, వద్దిరాజు మో హన్–వాసవిలు శ్రద్ధాంజలి ఘటించారు. అలాగే, ఎమ్మెల్యే శంకర్ నాయక్,మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, మున్నూరుకాపు ప్రముఖులు నాగేందర్ బాబు, ఆకుల రజిత్,మరికల్ పోత సుధీర్ కుమార్, సోంనారాయణ, ఇనుగుర్తి సర్పంచ్ రాంమూర్తి, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఛైర్మన్లు మర్రి రంగారావు, వద్దిరాజు శ్రీనివాస్, ధీకొండ వెంకన్న గౌడ్, భద్రి గోరెంట్ల, వేం రాంచంద్రారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రాజశేఖర్,బానోతు రవి, రవినాయక్ నివాళులర్పించారు.



# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు

### అనంతరం పలు కుటుంబాలకు పరామర్శ

**ముదిగొండ, కెరటం న్యూస్**



రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు పువ్వాడ అజయ్ కుమార్ సిఫారసుతో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు చొరవతో మంజూరైన ముదిగొండ మండలం వివిధ గ్రామాలకు చెందిన 4,67,500 రూపాయల విలువ చేసే 11 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను నేరుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం చిరుమర్రి గ్రామంలో ఇనుకొండ రాములమ్మ ఇటీవల మరణించడంతో వారి చిత్రపటానికి నివాళులు అర్పించిన అనంతరం ఇటీవల మరణించిన తలారి హేమంత్ చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం మాధపురం గ్రామంలో వార్డు మెంబెర్ రాజనాల వెంకన్న మాతృమూర్తి రాజనాల లక్ష్మి ఇటీవల మరణించడంతో వారి దశదిన కర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించిన వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాచేపల్లి లక్ష్మారెడ్డి, గడ్డం వెంకటేష్ గౌడ్, పోట్ల ప్రసాద్, బంక మల్లయ్య, పడిశాల భద్రయ్య, మోర్తాల రవీందర్ రెడ్డి, రెడ్డి మల్ల సత్యనారాయణ రెడ్డి, మద్దినేని చిన్న వెంకటేశ్వరరావు, కేతిరెడ్డి గోపిరెడ్డి, గడ్డం రమణారెడ్డి, తంగేళ్ల సైదులు, వెంకట్ రెడ్డి, కొత్తపల్లి నాగార్జున, పడిశాల నరేష్, వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

# ఇంగ్లాండ్ ఎన్నికల్లో ఖమ్మం వాసి ఎన్నిక

**ఖమ్మం స్పోర్ట్స్,మే06, కెరటం న్యూస్**



ఇంగ్లాండ్ దేశం హెూకింగ్ హెూం టౌన్ కౌన్సిల్ కు జరిగిన ఎన్నికల్లో ఖమ్మం బైపాస్ రోడ్డు, జర్నలిస్టు కాలనీకి చెందిన నాగెండ్ల నాగేంద్ర సత్తా చాటారు. వివరాల్లోకి వెళితే... ఖమ్మం నగరంలోని జర్నలిస్టు కాలనీలో నివాసం ఉంటున్న సీనియర్ జర్నలిస్టు నాగెండ్ల శివానంద పెద్ద కుమారుడు నాగెండ్ల నాగేంద్ర ఇంగ్లాండ్ దేశంలో నివాసం ఉంటున్నారు. మే నాలుగున హెూకింగ్ హెూం టౌన్ కౌన్సిల్ ఎన్నికలో ఆయన లేబర్ పార్టీ నుంచి ప్రాతినిధ్యంవహిస్తూ పోటీలో పాల్గొన్నారు. నాగేంద్ర తన వార్డులో అత్యధిక ఓట్లు సాధించారు. దీంతో కన్జర్వేటివ్ పార్టీ అభ్యర్థి ఓటమి పాలు కావడమే కాకుండా ఆ పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. నాగేంద్ర వచ్చే వారం తాను విధులలో చేరడానికి ఆసక్తిగా ఉన్నట్లు తెలిపారు. వివిధ స్థాయిల్లో హెూకింగ్ హెూం నివాసితులు నాగేంద్రకు ఆసక్తిగా మద్దతునిచ్చారు. నాగేంద్ర హెూకింగ్ హెూం నివాసితులు. ఈ సందర్భంగా నాగేంద్ర హెూకింగ్ హెూం లేబర్ పార్టీ నాయకురాలు అండీ క్లోయ్, పార్టీ అధినేతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# నేడు 'నామ' పర్యటన

**ఖమ్మం, మే 06, కెరటం న్యూస్**



బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వర రావు ఆదివారం ఖమ్మం జిల్లాలో పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొంటారని ఎంపీ క్యాంప్ కార్యాలయం శనివారం ప్రకటనలో తెలిపింది. ఖమ్మం, రఘునాధపాలెం, కారేపల్లి, కొణిజర్ల , నేలకొండపల్లి మండలాల్లో నామ నాగేశ్వరరావు పర్యటించనున్నారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలుతో పాటు పలు కుటుంబాలను పరా మర్శిస్తారని తెలిపింది. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని క్యాంప్ కార్యాలయం కోరింది.

# అధైర్య పడొద్దు తమ్ముడు అండగా ఉంటా..

### రిపోర్టర్ కృష్ణకు ఎమ్మెల్యే భరోసా..

**వైరా, మే 6, కెరటం న్యూస్**



అధైర్య పడొద్దు తమ్ముడు అన్నగా ఉంటా అని రిపోర్టర్ కృష్ణకు ఎమ్మెల్యే రాములు నాయక్ భరోసా అందించారు. వైరా మండల పరిధిలోని మునలిమడుగు గ్రామానికి చెందిన రిపోర్టర్ కృష్ణ కొద్దీ రోజుల క్రితం కిడ్నీ సంబంధిత శాస్త్ర చికిత్స చేయించుకున్నారు. ఆయన్ని వైరా రాజశేఖర్ నగర్ నందు ఎమ్మెల్యే రాములు నాయక్ శనివారం పరామర్శించి ధైర్యాన్ని అందించారు. ఈ సందర్భంగా కొంత ఆర్థిక సాయం అందించారు. త్వరగా కోలుకొని పత్రిక విలేకరిగా, గ్రామీణ వైద్యునిగా ప్రజలకు తన సేవలను పూర్తి స్థాయిలో కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు, పార్టీ పట్టణ అధ్యక్షులు మద్దెల రవి, వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బీడీకే రత్నం, జడ్పీ కోఆప్షన్ సభ్యులు లాల్ అహ్మద్, తొమ్మిదవ వార్డు ఇన్చార్జి సూర్యదేవర శ్రీధర్, జిల్లా నాయకులు పసుపులేటి మోహన్ రావు, 8వ వార్డు ఇన్చార్జి నందిగామ మనోహర్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు షేక్ బీభ సాహెబ్, వీరబాబు, కన్నెగంటి వెంకటేశ్వర్లు, గ్రేస్ దీన, బాబురావు, నిఖిల్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# రంగబంజర లో ప్రారంభానికి సిద్ధమైన అభయాంజనేయ స్వామి దేవాలయం

**తల్లాడ, కెరటం న్యూస్**



తల్లాడ మండలం రంగబంజర గ్రామంలో కీశే" మట్టా వెంకట పతి , సూరమ్మ ల జ్ఞాపకార్ధంగా వారి కుమారుడు మట్టా బుచ్చయ్య ధర్మపత్ని వెంకట నాగేశ్వరమ్మ , మరియు వారి కుటుంబ సభ్యుల సహకారంతో నూతనంగా నిర్మించిన శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవాలయం మరియు 30 అడుగుల ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట కు ముస్తాబైంది. జూన్ 7 లో తేదీ బుధవారం 7గం"37ని"లకు భద్రాచలం శ్రీరామధేవస్థానం ప్రధాన అ-ర్చకులు,ఈ సంవత్సరం సీతారాములవారి కళ్యాణం నిర్వహించిన శ్రీ రామ భద్రాచార్యులవారి చేతులమీదుగా అభయాంజనేయ స్వామి వారి ప్రతిష్ట కార్యక్రమం అత్యంత వైభవంగా జరుగనుంది. పెద్ద ఎత్తున జరగనున్న ఈ కార్యక్రమంలో రంగబంజర ప్రజలందరూ సహకరించాలని మట్టా బుచ్చయ్య ధర్మపత్ని వెంకట నాగేశ్వరమ్మ కోరారు. ఈ కార్యక్రమంలో పోలోజు సుధాకర్ చారి,గుగులోతు క్రిష్ణ, సొంటి నాగరాజు,వినోద్,తాటి శ్రీను, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# నీలమ్మ కుటుంబాన్ని ఆదుకోవాలి

**ఖమ్మం మే 6, కెరటం న్యూస్**

ఇటీవల ఖమ్మం నగరంలో మృతి చెందిన బానోతు నీలమ్మ కుటుంబాన్ని పూర్తిగా ప్రభుత్వం ఆదుకోవాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు బానోతు బద్రు నాయక్ శనివారం డిమాండ్ చేశారు. శనివారం సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నీలమ్మది కిడ్నాప్, హత్య కాదని ఇది యాక్సిడెంట్ అని పోలీసుల దర్యాప్తు లో తేలిందని సిపి ప్రకటించారు... సంతోషం. ఏప్రిల్ 27న ఖమ్మం వచ్చిన నీలమ్మ ఆమె అత్త మల్లమ్మ లు , 28న ఉదయం 9: 20 సమయంలో నీలమ్మ అత్త మల్లమ్మ మమత ఆస్పత్రి సమయంలో మూత్ర విసర్జనకు ఆటో నుంచి దిగగా, ఆటో అతను మల్లమ్మను వదిలి నీలమ్మ ను తీసుకొని వెళ్ళిపోయాడు. కాగా మే రెండవ తేదీన నీలమ్మ కుటుంబ సభ్యులు 2 టౌన్ పోలీస్ స్టేషన్ ని ఆశ్రయించగా, ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో గుర్తు తెలియని మృతదేహం ఉందని తెలియగా అక్కడ వెళ్లి అది నీలమ్మ మృతదేహంగా గుర్తించారు. ఆమె రోడ్డు ప్రమాదంలో బలమైన గాయం తగిలీ మృతి చెందిందని వివరించిన సిపి నీలమ్మ రోడ్డు ప్రమాదానికి గురికావడంతో గమనించిన ఓ ఆటో డ్రైవర్ ఆమెను ఆసుపత్రికి తరలించగా , ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిందని సిపి వెల్లడించిన విషయం అందరికీ తెలిసిందే. హాస్పిటల్ తరలించిన ఆటో డ్రైవర్ను ,ఆమెను యాక్సిడెంట్ చేసిన వాహనం ను, వ్యక్తిని గుర్తించినట్లు తెలిపిన సిపి.. అత్తను వదిలి నీలమ్మను తీసుకెళ్లిన ఆటో డ్రైవర్ను గుర్తించారా ? లేదా ? అనే విషయం స్పష్టం చేయలేదని తెలిపారు. ఈ అంశంపై కూడా దృష్టి సారించాలని కోరారు. ఇదిలా ఉండగా నీలమ్మ అదృశ్యమైన సమయంలో పోలీసులు అలసత్వం ప్రదర్శించారన్న ఆరోపణలపై చర్యలు తీసుకోవాలని




అన్నారు. ఎస్సీ, ఎస్టీ లంటే పోలీసులకు చులకన భావం ఉందని, గతంలో ఎన్నో సంఘటనలు ఖమ్మంలో చోటు చేసుకున్న విషయం అందరికి విదితమే అన్నారు. నీలమ్మ మృతి వార్తను కవరేజ్ చేస్తున్న విలేకరుల పై పోలీసుల ప్రవర్తన అమానుషం, ఫ్రెండ్లీ పోలీసింగ్ కు విరుద్ధంగా ఉందని తెలిపారు. ఖమ్మం లో కొంతమంది పోలీస్ అధికారుల వల్ల ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నీరుగారికి పోతున్న విషయాన్ని సిపి గమనించాలని విజ్ఞప్తి చేశారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్లు, మానవ హక్కుల ,మహిళా కమిషన్ ల ఆదేశాలను అమలు చేయడం లేదని ఆరోపించారు. నీలమ్మ ఘటనలో త్వరితగతిన న్యాయం చేయాలని, నిందితులను శిక్షించాలని కోరారు. ఈ సమావేశంలో ఐక్యవేదిక కన్వీనర్స్ అబ్దుల్ రెహమాన్ , షేక్ నజీమా, గుమ్మడి కనకరాజు, కోటేష్ నాయక్, జంపా నాయక్, కిషన్ నాయక్, ఉపేంద్ర నాయక్, రమ్య, వీరన్న నాయక్, రవీందర్ నాయక్ , శ్రీనివాస్ నాయక్ , రావుల వెంకట్, మట్టి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రోజుకు రూ.600 కూలి ఇవ్వాలి

**రఘునాథ పాలెం, కెరటం న్యూస్**



వ్యవసాయ కార్మిక సంఘం రఘునాథపాలెం మండల కమిటీ ఆధ్వర్యంలో కామంచి కల్లు గ్రామంలో ఉపాధి హామీ పనుల వద్ద మేడే కార్యక్రమం చేసి జెండా ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమానికి ప్రతాపనేని వెంకటేశ్వర్లు గారు అధ్యక్షు తన సమావేశం జరిగింది ముఖ్యఅతిథిగా రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీనివాస్ రావు గారు మాట్లాడుతూ 137 సంవత్సరాల క్రితం అమెరికా దేశంలో చికాగో నగరంలో 18 గంటలు పని నుండి ఎనిమిది గంటలు సాధించుకోవడం కోసం జరిగిన పోరాటంలో అసువులు బాసిన అమరవీరుల రక్తంతో తడిసిన ఎర్ర చొక్కానే ఈ ఎర్రజెండా అని ఆరోజు ఎర్రజెండా పుట్టింది పేదల పక్ష నిలబడింది 8 గంటల పనిని సాధించుకోవడం జరిగింది ఎన్నో హక్కులను కార్మికులు సాధించుకొని ఆ రోజు నుండి ఈరోజు వరకు కార్మికులు మే డే దినోత్సవం జరుపుకోవడం జరుగుతుంది అని అంటూ ఇప్పుడున్న ప్రభుత్వాలు మల్ల ఎనిమిది గంటలు తీసేసి 12 గంటలు పని చేయించాలని మన ఉపాధి హామీని ఎత్తేయాలని మోడీ ప్రభుత్వం చూస్తా ఉంది అందుకని కార్మికులందరూ ఏకమై మే డే స్ఫూర్తితో రోజు కూలి 600 ఇవ్వాలని రెండు వందల రోజుల పని దినాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ పోరాటాల సిద్ధం కావాలని కార్మికులను కోరారు కార్యక్రమంలో గ్రామ అధ్యక్షురాలు కుమ్మరి నాగమణి ఉండేటి వెంకటలక్ష్మి సర్వర్ మియా వెంకట నరసయ్య గారు రామంజి గారు పద్మ గారు వెంకటమ్మ రాజ్యము పోస్ట్ నాగమణి కార్మికులు పాల్గొన్నారు.

# సమస్యలకు నిలయంగా ఖమ్మం ప్రధాన రైల్వే స్టేషన్

**పరిష్కరించకుంటే ఆందోళనలు చేస్తాం**

**డి.వై.యఫ్.ఐ జిల్లా కార్యదర్శి షేక్.బషిరుద్దిన్ డిమాండ్**

**డి.వై.యఫ్.ఐ జిల్లా కమిటీ అధ్వర్యంలో సమస్యలపై రైల్వే స్టేషన్ లో సర్వే**

**వెంటనే జిల్లా యమ్.పి నామాకి పోన్ చేసిన డి.వై.యఫ్.ఐ జిల్లా నాయకత్వం**

**స్పందించిన యమ్.పి నామ.నాగేశ్వరరావు**

**సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ**

ఖమ్మం (మే 06) కెరటం న్యూస్

సమస్యలకు నిలయంగా ఖమ్మం ప్రధాన రైల్వే స్టేషన్ మారిందని, మోడీ చెప్పిన స్వేచ్ భారత్ ఇదేనా...?సమస్యలను వెంటనే పరిష్కరించకుంటే ఆందోళనలు చేస్తాం అన్ని డి.వై.యఫ్.ఐ జిల్లా కార్యదర్శి షేక్.బసీరుద్దిన్ డిమాండ్ చేశారు. స్థానిక ఖమ్మం రైల్వే స్టేషన్ లో డి.వై.యఫ్.ఐ జిల్లా కమిటీ అధ్వర్యంలో సమస్యలపై సర్వే నిర్వహించడం జరిగింది. సర్వే అనంతరం వెంటనే జిల్లా యమ్.పి నామ నాగేశ్వరరావు గారికి డి.వై.యఫ్.ఐ జిల్లా కార్యదర్శి షేక్.బసీరుద్దిన్ పోన్ చేయడంతో స్పందించిన యమ్.పి నామ నాగేశ్వరరావు సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా డి.వై.యఫ్.ఐ జిల్లా కార్యదర్శి షేక్.బసీరుద్దిన్ మాట్లాడుతూ స్టేషన్ లో నిబంధనలకు విరుద్ధంగా పార్కింగ్ పేరుతో ఇష్టానుసారంగా అన్ని వాహనదారుల నుండి డబ్బులు వసూళ్లు చేస్తూ పార్కింగ్ లో సీసీ కెమెరాలు,పరిశుభ్రత కుడా లేదని ఆయన తెలిపారు. స్టేషన్ మొత్తం చెత్త చేదరంతో మంచినీరు త్రాగే దగ్గర ఈగెలు,దోమలు వాలుతు స్టేషన్ మొత్తం అపరిశుభ్రంగా ఉందనీ,ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్టేషన్ ముంధు ప్రక్కనే సెప్టిక్ ట్యాంక్ ఓపెన్ గా ఉంచారని తీవ్రమైన దుర్వాసన వస్తుందని,వెయిటింగ్ రూమ్స్ ని అసలు క్లీన్ గా ఉంచడం లేదని ఆయన ఆరోపించారు. కంట్రాక్టర్స్ స్టేషన్ లో పనిచేసే సిబ్బందికి కనీస వేతనాలు ఇవ్వకుండ టార్గెట్స్ ఇస్తు తీవ్రమైన శ్రమ దోపిడీకి చేస్తున్నారని, స్టేషన్ ముందు ఉంచిన జాతీయ జెండా చాలా రోజుల నుండీ ఊడిపోయిన,కనీసం పట్టించుకోవడం లేదని ఆయన అన్నారు. మోడీ, బీజేపీ ప్రభుత్వం రైల్వే స్టేషన్ల అభివృద్ధికి అధిక నిధులు కేటాయించి సుందరికరిస్తునమని మాటలకే పరిమితం అయిందని, స్వేచ్ భారత్ పేరుతో అడవిడి చేయడమే తప్ప ఆచరణలో ఎక్కడ ఉందనీ ఆయన ప్రశ్నించారు. వెంటనే సమస్యల పరిష్కారం కోసం కేంద్ర ప్రభుత్వం,అధికారులు, కాంట్రాక్టర్లు తగ్గిన చర్యలు తీసుకోనీ సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశాడు. లేనిపక్షంలో డి.వై.యఫ్.ఐ సంఘం అధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డి.వై.యఫ్.ఐ జిల్లా అధ్యక్షుడు మద్దాల.ప్రభాకర్, రాష్ట్ర కమిటీ సభ్యులు చింతలరమేష్, శీలం. వీరబాబు, జిల్లా నాయకులు కొంగరి నవీన్, కనపర్తి. గిరి, రామిశెట్టి సురేష్,మాజి డి.వై.యఫ్.ఐ మాజి నాయకుడు కే.వి.పి.యస్ రాష్ట్ర కమిటీ సభ్యులు బొట్ల.సాగర్ తదితరులు పాల్గొన్నారు.





## బుడియా బాపు జాతర సందర్భంగా కబడ్డీ పోటీలను ప్రారంభించిన గిరిజన సంఘం నేత భూక్యా వీరభద్రం

కొణిజర్ల, కెరటం న్యూస్

మండల పరిధిలో ఉప్పల చేలక గ్రామంలో గుగులోతు బిచ్చ సాధు ఆధ్వర్యంలో బుడియా బాపు జాతర సందర్భంగా కబడ్డీ పోటీలను ఏర్పాటు చేశారు. కబడ్డీ పోటీలను తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిపిఎం వైరా నియోజకవర్గ ఇన్చార్జి భూక్యా వీరభద్రం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజన సంస్కృతి సంప్రదాయ పరిరక్షణలో భాగంగా జాతర జరుగుతుందని, ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కబడ్డీ పోటీలు గ్రామీణ క్రీడాకారులకు స్నేహభావం ఏర్పడుతుందని ఆయన తెలిపారు. క్రీడా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులకు ఆయన అభినందనలు తెలియజేశారు. కార్యక్రమం నిర్వాహకులు గుగులోతు బిచ్చసాధు ను భూక్యా వీరభద్రం శాలువాతో సత్కరించారు, కార్యక్రమంలో గుగులోతు శ్రీను, రాజా, రాజారాం,పి ఈ టీ బానోతు శోభన్ బాబు, క్రీడాకారులు గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొని కబడ్డీని తిలకించారు.

## ఉపాధి పెండింగ్ బిల్లులు చెల్లించాలి

**వ్యకాస రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాస్**

ఖమ్మం రూరల్, కెరటం న్యూస్



ఉపాధి పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు యర్రా శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని పల్లెగూడెం గ్రామంలో ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశాలను వ్యకాస ఖమ్మం రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యకాస మండల నాయకులు మునగాల లాల్ బాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో యర్రా శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధి కార్మికులకు పని ప్రదేశాల్లో మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఉపాధి కార్మికులకు మెడికల్ కిట్లు,ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రోజుకు కనీస వేతనం 600 ఇవ్వాలన్నారు. మేడే వారోత్సవాల సందర్భంగా సంఘం జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వడ్లమూడి నాగేశ్వరరావు, మేట్లు మునగాల సుమలత, సంగమ్మ, భీములు, ఉమా, ఉష, అనురాధ, మరియమ్మ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కారు ఆటో ఢీ కొని ఒకరు మృతి

**ఒకరు మృతి ఒకరు పరిస్థితి తీవ్రంగా ఉండటంతో ప్రభుత్వ ఖమ్మం ఆసుపత్రికి తరలించారు**

**స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు**

సత్తుపల్లి, కెరటం న్యూస్ ప్రతినిధి



సత్తుపల్లి పట్టణ పరిధిలోని మసీదు రోడ్డు చెందిన బొర్రా వెంకటేశ్వరరావు 50. తన అక్క సత్యవతి ని చాట్రాయి మండలం బురుగు గూడెం నుంచి సత్యవతి ని నిద్ర కు ఆటోలో సత్తుపల్లి కి తీసుకొని వస్తుండగా వేంసూరు నందు గల మెట్ట ఆంజనేయ స్వామి దేవాలయం సమీపంలో సత్తుపల్లి నుండి వెళుతున్న కారు ఢీకొనడంతో, బొర్రా వెంకటేశ్వర రావు 50 అక్కడికక్కడే మృతి చెందగా, ఆటో డ్రైవర్ లక్ష్మణుకు తీవ్ర గాయాల అయ్యాయి వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రధమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, ఈ సంఘటనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## వర్షం వల్ల నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి :పాలడుగు భాస్కర్

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

అకాల వర్షం వల్ల పంట నష్టపోయిన రైతుల వెంటనే ఆదుకోవాలని సి పిఎం పార్టీ మధిర నియోజకవర్గ ఇన్చార్జి పాలడుగు భాస్కర్, సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖమ్మం సిపిఎం పార్టీ ఆఫీసు నందు మధిర నియోజకవర్గం సమావేశం చింతలచెరువు కోటేశ్వరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల అకాల వర్షం వల్ల రైతులకు చేతికి వచ్చిన పంట తడిసినష్టం జరిగిందని, ఈ నష్టాన్ని ప్రభుత్వం అంచనా వేసి రైతులకు నష్టపరిహారం అందించాలని, వర్షం వల్ల తడిసిన మొక్కజొన్న, వరి పంటలను వెంటనే కొనుగోలు చేయాలని, మొక్కజొన్న వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి తడిసిన పంటను వెంటనే గిట్టుబాటు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు, పంట నష్టానికి ఎకరానికి పదివేల రూపాయలు చెల్లిస్తానని హామీని అమలు పరచాలని కోరారు. రైతులకు లక్ష రూపాయల రుణమాఫీని వెంటనే అమలు పరచాలని, వరి కొనుగోలులో తరుగు శాతాన్ని తీసివేయాలని కోరారు, కేంద్ర ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధరతో పాటు, పండించిన పంటను వెంటనే కొనుగోలు చేసి, రైతులు ఖాతాలో వెంటనే డబ్బులు వేయాలని కోరారు, ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు, బండి పద్మ, దొండపాటి నాగేశ్వరరావు మడిపల్లి గోపాలరావు, దివ్వల వీరయ్య, మండల కమిటీ సభ్యులు మండల కార్యదర్శులు పూర్తికాలం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రియాంక గాంధీకి పోచంపల్లి చీరలు



**బహుకరించేందుకు ఖరీదు చేసిన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క**

**చేనేత కార్మికులకు, కాంగ్రెస్ కు విడదీయరాని బంధం ఉందని వ్యాఖ్యలు**

పాదయాత్ర నుండి కెరటం న్యూస్ ప్రత్యేక ప్రతినిధి

పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా 51వ రోజు శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండల కేంద్రంలో చేనేత కార్మికులతో సమావేశమైన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఈ సందర్భంగా చేనేత కార్మికులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. బిఆర్ఎస్ పరిపాలనలో చేనేతకు అందుతున్న ప్రభుత్వ రాయితీలు, ప్రోత్సాహకాల గురించి అడిగి తెలుసుకున్న సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఈ సందర్భంగా వారి సమస్యలను గురించి వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం నుంచి సరైన ప్రోత్సాహం లేక చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారని మూడేళ్లుగా వారికి ప్రభుత్వం ఇవ్వాల్సిన పరిహారం కూడా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేసిన చేనేత కార్మికుల మాటలు విని చలించిపోయిన సీఎల్పీ నేత భట్టి ఆవేదన వ్యక్తం చేశారు. చీరలు తయారు చేయడానికి చేనేత కార్మికులు పడేటువంటి శ్రమ, చీరలు తయారు చేసే మగ్గాలను, నేతన్నలు నేసే విధానాన్ని ప్రత్యక్షంగా వాటిని నేస్తూ పరిశీలించిన సీఎల్పీ నేత భట్టి పూర్తి గా చేనేత కు సంబంధించిన విధానాన్ని పరిశీలించారు. పెద్ద ఎత్తున గుమ్మిగూడిన చేనేత కార్మికులు కాంగ్రెస్ పార్టీ పక్షాన చేనేత రంగాన్ని బ్రతికించాలని భట్టిని వేడుకున్నారు. చేనేత కార్మికులకు కాంగ్రెస్‌కు విడదీయని అనుబంధం ఉందని చెప్పిన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క కాంగ్రెస్ హయాంలో చేసిన అభివృద్ధి గురించి వివరించారు. మూడు రంగుల జెండాలో మధ్యలో ఉన్న చరకానే దీనికి సజీవ సాక్ష్యం అని ఉదహరించారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను పోగొట్టడానికి ఉపాధి అవకాశాలను మెరుగుపరచు కోవడానికి చేనేత స్వయం ఉపాధి పెద్ద ఎత్తున ఉపయోగపడుతుందని, దీని ద్వారా నిరుద్యోగ సమస్యను కొంతమేరకు తగ్గించవచ్చని అన్నారు. హైదరాబాద్ సరూర్ నగర్ లో ఈ నెల 8వ తేదీన నిర్వహిస్తున్న యువ సంఘర్షణ సభకు ముఖ్యఅతిథిగా హాజరవుతున్న శ్రీమతి ప్రియాంక గాంధీ కి పోచంపల్లి చేనేత కార్మికులు నేసిన చీరలు బహుకరించడానికి సిల్క్ చీరలు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఖరీదు చేశారు. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పోచంపల్లి చీరలను కొనుగోలు చేయడం తమ వృత్తిని ప్రోత్సహించినట్లుగా భావిస్తున్నామని అక్కడి కార్మికులు హర్షం వ్యక్తం చేశారు.

# జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి

**రాష్ట్రానికి అవార్డులు రావడం వెనుక కార్యదర్శుల కృషి ఉంది**

**ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్**

వనం నాగయ్య, కెరటం న్యూస్




వైరా నియోజకవర్గ కేంద్రములో వైరా ఎంపిడీవో కార్యాలయం ఎదుట గత 9రోజులుగా జూనియర్ ఔట్ సోర్సింగ్ పంచాయితీ కార్యదర్శి లను పర్మినెంట్ చేయాలని కోరుతూ చేస్తున్న నిరువదిక సమ్మెకు మద్దతు తెలిపిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గారు,జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు,వైరా నియోజకవర్గ పిసిసి సభ్యులు,వైరా నియోజకవర్గ ఇన్చార్జి మాలోత్ రాందాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం ఉద్యోగ కాలపరిమితి పూర్తయిన తర్వాత కూడా వారిని పర్మినెంట్ ఉద్యోగులుగా చేయకపోవడం బాధాకరమన్నారు. వారి ప్రధాన డిమాండ్లను వెంటనే పరిష్కారం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పారిశుద్ధ్యం, పరిశుభ్రత, గ్రామాల అభివృద్ధి వంటి అంశాల్లో తెలంగాణలోని గ్రామ పంచాయతీలకు అవార్డులు వస్తున్నాయని జబ్బలు కొట్టుకుంటున్న ప్రభుత్వం అందులో కీలక పాత్ర వహిస్తున్న ప్రొబేషనరీ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను ఏ మాత్రం పట్టించుకోకపోవడం అన్యాయం. గ్రామాల్లో జరిగే అభివృద్ధి పనులైన నర్సరీలు, వైకుంఠధామాలు, డంపింగ్ యార్డులు, ఇంకుడు గుంతలు, మరుగుదొడ్ల నిర్మాణాలు, పల్లె ప్రకృతి వనాలు, రైతు వేదికలు, క్రీడా ప్రాంగణాలు, కిచెన్ గార్డెన్ లతోపాటు పల్లె ప్రగతి, హరితహారం, స్వచ్ఛ భారత్ కార్యక్రమాల అమలులో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల పాత్ర క్రియాశీలం అని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పంచాయితీ కార్యదర్శి లను పర్మినెంట్ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి,పొదిలి హరినాథ్, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ దర్శి చేన్నారావు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, బిసి సెల్ అధ్యక్షులు చప్పిడి వెంకటేశ్వరరావు, గొల్లపూడి కృష్ణారావు, ఎస్టీ సెల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుగులోత్ రాము,స్నానాలు లక్ష్మీపూరం ఉప సర్పంచ్ మల్లు రామకృష్ణ, వేల్పుల భారత్,నడిపి,తదితరులు ఉన్నారు.




# శ్రీశైలం ఘటనపై ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతి

**క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు గురించి ఫోన్‌లో అక్కడి జిల్లా వైద్యాధికారులు, అధికారులతో మాట్లాడిన నామ నాగేశ్వరరావు**

**ఘటనపై పూర్తి స్థాయిలో ఆరా**

**మెరుగైన వైద్యం అందించాలని అధికారులను కోరిన నామ**

**దగ్గరుండి క్షతగాత్రులను ఆదుకోవాలని అధికార యంత్రాంగాన్ని, ఆస్పత్రి వైద్యులను కోరిన నామ నాగేశ్వరరావు**

**క్షతగాత్రులతో మాట్లాడి, ఓదార్చిన నామ నాగేశ్వరరావు**

ఖమ్మం, మే 06, కెరటం న్యూస్





శ్రీశైలం ఘాట్ రోడ్డులో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండకు చెందిన భక్తులు తీవ్రంగా గాయపడడం పట్ల బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చంద్రుగొండకు చెందిన భక్తులు శనివారం శ్రీశైలం మల్లన్న దర్శనానికి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో వెళుతుండగా శ్రీశైలం ఘాట్ రోడ్డులో చిన్నారుట్ల మూలమలుపు వద్ద బస్సు అదుపు తప్పి బోల్తా పడిన విషయం తెలియగానే నామ నాగేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే అక్కడి జిల్లా అధికారులకు హుటాహుటిన ఫోన్ చేసి, సంఘటన గురించిన సమగ్ర సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు.

ఘటనపై పూర్తి స్థాయిలో ఆరా తీయడమే కాకుండా వైద్య సేవలు పై వైద్యాధికారులను అప్రమత్తం చేశారు. క్షత గాత్రులకు మెరుగైన తక్షణ వైద్యం అందించాలని నంద్యాల జిల్లా వైద్యాధికారులను కోరారు. మెరుగైన వైద్యం, చికిత్స, బాధితులకు సాయం గురించి వైద్యాధికారులతోను, అధికార యంత్రాంగంతోనూ మాట్లాడారు. క్షతగాత్రులను దగ్గరుండి ఆదుకోవాలని అధికారులను నామ నాగేశ్వరరావు కోరారు. దేవస్థానం ఆస్పత్రి, సున్నిపెంట ఆస్పత్రిలో క్షతగాత్రులకు చికిత్స అందిస్తున్న డాక్టర్ల బృందంతోను, పోలీస్ అధికారులతోను , స్థానిక ఎమ్మార్వో తోను, క్షత గాత్రులు తోను నామ నాగేశ్వరరావు ఈ సందర్భంగా మాట్లాడారు. ధైర్యంగా ఉండాలని నామ క్షతగాత్రులను ఓదార్చారు. అంతేకాకుండా ఘటన గురించిన సంపూర్ణ సమాచారాన్ని చంద్రుగొండ మండల బీఆర్ఎస్ అధ్యక్షులు దారా బాబుకు తెలియజేసి, అప్రమత్తం చేశారు నామ నాగేశ్వరరావు.



# ఆత్మహత్యలు లేని తెలంగాణ కాంగ్రెస్ లక్ష్యం

**ఇందిరమ్మ రాజ్యంలో చేనేతరంగానికి పెద్దపీట**

**చేనేత సమస్యలపై దీక్ష చేస్తున్న కార్మికుల పోరాటానికి భట్టి మద్దతు**

**జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు సిఎల్పీ నేత భట్టి సంఘీభావం**

**51వ రోజు పోచంపల్లిలో కొనసాగిన పాదయాత్ర**

పాదయాత్ర నుండి, కెరటం న్యూస్ ప్రత్యేక ప్రతినిధి

ఆత్మహత్యలు లేనటువంటి చేనేత కార్మికుల జీవితాలను చూడటమే కాంగ్రెస్ లక్ష్యంగా రానున్న ఇందిరమ్మ రాజ్యంలో చేనేత రంగానికి పెద్ద పీట వేస్తామని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. భూదాన్ పోచంపల్లి మండలంలో కేంద్రంలో చేనేత సహకార సొసైటీ కార్యాలయం ఎదురుగా చేనేత సమస్యల పై దీక్ష చేస్తున్న కార్మికుల పోరాటానికి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా శనివారం సంఘీభావం ప్రకటించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ ధనిక రాష్ట్రంలో చేనేత రంగాన్ని మరింత ఎక్కువగా ప్రోత్సహించడానికి ఇవ్వాల్సిన సబ్సిడీ రాయితీలు ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం జియో విధానం తీసుకువచ్చి అనేక కొర్రీలు పెట్టడం దుర్మార్గమని జియో టాకింగ్ పేరుతో రాష్ట్రంలో కేవలం 17 లక్షల మంది చేనేత కార్మికులు మాత్రమే ఉన్నారని తక్కువ చూపించే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తున్నదని మండిపడ్డారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఉన్న సమయంలో చేనేత కార్మికులకు 350 కోట్ల రూపాయలు రుణమాఫీ చేసిన చరిత్ర కాంగ్రెస్ కు ఉన్నదన్నారు. రాష్ట్రంలో నేత కార్మికులు ఆత్మహత్య చేసుకునే దుస్థితి తీసుకువచ్చిన పాలకులు తలదించుకోవాలన్నారు. చేనేత ఆకలి చావులు వారి సమస్య కాదని అది సామాజిక సమస్యగా గుర్తించాలన్నారు. చేనేత రంగాన్ని ఆదుకోకుంటే సమాజానికి పెద్ద నష్టమని భావించిన స్వర్గీయ వైయస్సార్ అనేక సబ్సిడీలు రైతులు తీసుకొచ్చారని వెల్లడించారు. చేనేతరంగాన్ని వ్యాపార కోణంతో చూడకుండా నాగరికత అంశంగా ప్రభుత్వం గుర్తించి వారికి అందివ్వాల్సిన రాయితీలు, ప్రోత్సాహాలు జాప్యం జరగకుండా ఇవ్వాలన్నారు. చేనేత నూలుపై కేంద్ర ప్రభుత్వం విధించే జిఎస్టి 18%, రాష్ట్ర ప్రభుత్వ విధించే నాలుగు శాతం పన్నులు వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. బీసీ సప్లై చట్టం తీసుకొస్తే నేత కార్మికులకు సమగ్రమైన నిధులు వస్తాయని, పరిహారం కోసం పదిలక్షలు ఇవ్వాలని కోరుతున్న చేనేత కార్మికుల కోరిక చాలా చిన్నదిగా ఉంటుందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం చేనేత నూలుపై ఇచ్చే సబ్సిడీ సక్రమంగా ఇవ్వడం లేదని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మూడు నెలలకు ఒకసారి అందిస్తామని వెల్లడించారు. మరమగాలకు ఉచిత కరెంటు ఇవ్వాలని కోరుతున్న నేత కార్మికుల కోరికను కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచి అమలు చేస్తామని హామీ ఇచ్చారు. పోచంపల్లి మండల కేంద్రంలో ఆత్మహత్య చేసుకున్న 10 మంది చేనేత ఏమీ లేదు కార్మికుల కుటుంబాలకు ఇచ్చే పరిహారం మూడేళ్లు ఇవ్వకుండా ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యంపై మండి పడ్డారు. బాయిత కుటుంబాలకు తక్షణమే పరిహారం విడుదల చేయాలని సమావేశంలో త అధికారులతో మాట్లాడుతానని వారికి భరోసా ఇచ్చారు. రైతు భీమా తరహా లోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే చేనేత బీమా పథకం తీసుకొస్తామని వెల్లడించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మంచి రావలసిన సబ్సిడీ సకాలంలో ఇవ్వడం లేదని అడిగినందుకు చేనేత సొసైటీ పాలకవర్గ సభ్యులపై పెట్టినటువంటి అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయకపోతే ఆరు నెలల్లో వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని కేసు ఎత్తివేస్తామని హామీ ఇచ్చారు. సహకార సంఘం ఎన్నికలు జరపకుండా ప్రభుత్వ అప్రజా సామికంగా వ్యవహరించడం తగదని వెంటనే ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మహత్య చేసుకున్న పదిమంది చేనేత కుటుంబాలకు అందాల్సిన పరిహారం ప్రభుత్వం మూడేళ్లుగా విడుదల చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. పదిమంది బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి 20 వేల చొప్పున తాను ఆర్థిక సాయం అందిస్తానని ప్రకటించి వారికి ఓదార్పు కలిగించారు.